# నగర పాలక సంస్థ, గుంటూరు

## పత్రికా ప్రకటన

తేది: 17-7-2025

స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన "సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ 2024–25" పోటీల్లో గుంటూరు నగరపాలక సంస్థకు ప్రతిష్టాత్మక అవార్డు లభించడం అనందంగా ఉందని, జాతీయ స్థాయిలో గుంటూరు ఖ్యాతిని చాటడంలో కృషి చేసిన నగరపాలక సంస్థ ప్రజారోగ్య కార్మికులు, అధికారులు, నగర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం న్యూ డిల్లోలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన 2024-25 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డ్ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె.పట్టాభిరాం, నగర మేయర్ కోవెలమూడి రవీంద్రలు అవార్డ్ ని అందుకున్నారు.

ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ 2014 నుండి కేంద్ర ప్రభుత్వం దేశంలోని నగరాలు, పట్టణాల్లో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను ప్రకటిస్తుందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పాటు చేసి 10 ఏళ్లు నిండిన సందర్భంగా దేశంలో గతంలో ర్యాంక్ లు వచ్చి, ప్రస్తుతం స్వచ్ఛత ప్రమాణాల్లో ఉన్నత స్థానంలో నిలిచిన 23 నగరాలను సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలుగా ప్రకటించిందని, వాటిలో 3 నుండి 10 లక్షల జనాభా లోపు నగరాల్లో గుంటూరు నగరపాలక సంస్థ నిల్వడం గర్వకారణం అని అన్నారు. అలాగే 5 స్టార్ రేటింగ్ తో ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ సాధించామని పేర్కొన్నారు. అవార్డ్ దక్కిన స్పూర్తితో రానున్న కాలంలో గుంటూరులో తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా పటిష్టంగా సేకరణ చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పారిశుధ్యంపై బహుళ అవగాహన కార్యక్రమాలు, స్కూల్స్, కాలేజీల్లో విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా భవిష్యత్తులో గుంటూరు నగరాన్ని దేశంలోనే క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.